Regd. No: H/NL 91

ప్రతి 50 పైసలు

శుక్రవారం 6-5-1977

A Home
When you are away
From your house
Homely Meals
Decent Rooms
Best service are our specialities
Don't Mis to stay at-
HOTEL
NAVAYUGA
Phone : 76164
1, Bishop Avenue Road
MADRAS - 600004

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 49 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 17

FAMOUS
"Bharat" at its best
"Plain" multichannel
for just
Rs. 2050 only
(Taxes & Accessories Extra)
Contact: Ph: 935
A. B. Television
A-9. Aurobindo Nagar
NELLORE.

# ఇందిరాగాంధీ | ఆమెను అజ్ఞాతవాసానికి పంపడమా? నాయకత్వం వహించమని కోరడమా?

# కాంగ్రెస్‌కు, దేశానికి ఏది మంచిది?

ఇది వ్రాస్తున్న సమయానికి కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నిక జరగలేదు కాని, పోటీ అనివార్యమనే అభిప్రాయం మాత్రం దృఢ గావుంది ఈ పోటీ ఇందిరాగాంధీ, కాసవా వర్గాల మధ్యే నేటికూడా స్పష్ట మైంది. శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇందిరాగాంధీ అభ్యర్థి; పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్య మంత్రి శ్రీ సిద్ధార్థ శంకర రే కాసవా వర్గం అభ్యర్థి. అలాగా ఇందిరాగాంధీ మంత్రివర్గంలో వుండి, లోక్‌సభకు ఎన్నికైన ఏకైక ఉత్తరదేశీయుడు శ్రీ కరణ్ సింగ్ కూడా అభ్యర్థి నేనూటు వచ్చింది. బ్రహ్మానందరెడ్డి, కరణ్ సింగ్ ఇద్దరూ ఇందిరాగాంధీకి అనుకూలురు. అందువల్ల పోటీలో వీళ్ళిద్దరూ వుండరు; పోటీ జరిగేది వారిలో ఒకరే వుండబోతారు.

ఇక్కడ చర్చించదలచుకున్న సమస్య కాంగ్రెసు అధ్యక్షుడుగా ఏ వర్గం అభ్యర్థి ఎన్నుకోబడతాడనేది కాదు. కాంగ్రెస్ నేడున్న ముండమోసిన స్థితిలో, మూలా అగా కొట్టుకొనే సిగ్గుమాలినతనం ఏమిటా అనేదే! 'ఇందిరాయే ఇండియా' అని ఇందిరాగాంధీని గూర్చి; శంకరాచార్యుడు, వివేకానందుడని సంజయ్‌గాంధీని గూర్చి మొన్నటివరకు భట్రాజు పొగడ్తం పొగిడిన కారువా ఈనాడు ఇందిరాగాంధీ వ్యతిరేకవర్గ నాయకుడు కావడమేమిటి? అలహాబాదు హైకోర్టు తీర్పు అనంతరం ఇందిరాగాంధీని రాజీనామా చేయనివ్వకుండా, ఎమర్జెన్సీ ప్రవేశపెట్టమని సలహా యిచ్చి, ఆ పత్రాన్ని ఎత్తుకొని ఇందిరాగాంధీకోసారు రాష్ట్రపతివద్దకు పోయి ప్రకటన జారీచేయించి, ఎమర్జెన్సీ పాపాల భైరవులలో ప్రధానుడైన సిద్ధార్థ శంకరరే ఇందిరాగాంధీ వ్యతిరేకవర్గ అభ్యర్థి కావడమేమిటి? ఎన్నికల్లో పరాజయమయ్యేవరకు బుద్ధిమంతులుగా ఇందిరాగాంధీ చెప్పినట్లు విని, ఆపిన గిరి దాటని కాంగ్రెస్ నాయకులు ఈ నాడు పెద్ద పీకలుగా ఆమెకు వ్యతిరేకంగా. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా మాట్లాడడమేమిటి? నగుబాటుగా వుంది!

ఎ. ఐ. సి. సి. సమావేశంలో సిద్ధార్థ శంకరరే వెలిబుచ్చినట్లు ఇందిరాగాంధీయే కాదు, కాంగ్రెస్‌లోని ప్రతిఒక్కరు, పై

—కొరవ 7వ పేజీలో

# ముఖ్యమంత్రి వెంగళరావు రాజీనామా!

కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నిక మనరాష్ట్ర రాజకీయాలను కల్లోలపరచేట్లు వుంది. ఏ. ఐ. సి. సి సమావేశానికి పోయిన శ్రీ వెంగళరావు తాను ముఖ్యమంత్రిత్వానికి రాజీనామా యివ్వబోతున్నట్లు ఢిల్లీలో ప్రకటించారు. వేరొకనాయకుని ఎన్నికకు ఏర్పాట్లు చేసుకోవలసిందిగా ఆయన కాంగ్రెస్ అధ్యక్షుడు స్వర్ణసింగ్, పార్లమెంటు కాంగ్రెస్ నాయకుడు శ్రీ చవాన్‌లకు చెప్పారట. కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ అంతులే వెంగళరావుగార్ని కలుసుకొని, రాజీనామా ఆలోచన విరమించుకోమని కోరారని, కాని ఆయన తననిర్ణయంమీద గట్టిగా నిలబడ్డారని ఢిల్లీవార్త. కాంగ్రెస్ అధ్యక్షతకు శ్రీ బ్రహ్మానందరెడ్డి అభ్యర్థి కావడంపట్ల నిరసనగా వెంగళరావుగారు ఈ నిర్ణయం తీసుకున్నట్లుంది.

బ్రహ్మానందరెడ్డి అభ్యర్థిత్వాన్ని నివారించడానికి, నిరోధించడానికి ఈ బ్రహ్మాస్త్రం ప్రయోగింపబడుతున్నదో; లేక బ్రహ్మానందరెడ్డి అభ్యర్థిత్వం ఖాయమైపోయి నందువల్ల వెంగళరావుగారు తెగింపుగా ఈ నిర్ణయానికొచ్చారో తెలియదు. బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత రాజకీయంగా వెంగళరావుకు చావు బ్రతుకుల సమస్య. అందువల్లనే కారువా రాజీనామా అనంతరం బ్రహ్మానందరెడ్డి కాంగ్రెస్ అధ్యక్షుడన్నప్పుడుకూడా వెంగళరావు గట్టిగా వ్యతిరేకించారు; అప్పటికి ఆ గండం గడచిపోయింది. ఇప్పుడేమవుతుంది?

వెంగళరావు ఈనాటికీ ఇందిరాగాంధీ నాయకత్వంపట్ల అచంచల విశ్వాసంగల వ్యక్తి. తన విశ్వాసాన్ని వెంగళరావుగారు శాసనసభ కాంగ్రెసుపార్టీ తీర్మానంద్వారా ప్రకటించుకున్నారుకూడా! ఇందిరాగాంధీకి వెంగళరావుమీద ఆ గురుత్వం వుంది. ఎన్నికలతర్వాత వెంగళరావును దించాలని బ్రహ్మానందరెడ్డి విశ్వప్రయత్నం చేస్తే, ఆమె దాన్ని వారించింది. 42లో 41 స్థానాలు కాంగ్రెస్‌కు సంపాదించిన వ్యక్తిని దిగిపొమ్మని చెప్పడానికి ఎవ్వరికి హక్కు లేదన్నది. అటువంటి ఇందిరాగాంధీ

—కొరవ 7వ పేజీలో

అన్నీ నెల్లూరు కథలే....
అన్నీ నెల్లూరు సంగతులే..!

★ వేదంవారి 'ప్రతాపరుద్రీయ' నాటకానికి ఆధారభూతమైన కథ...
★ ఒకనాడు వేలాది ఉద్గ్రంథాలను ప్రచురించి ఇంటింటా సారస్వత దీపం వెలిగించి, ఈనాడు అతి దీనావస్థలో చిమ్మచీకటిలో మగ్గుతున్న 'వావిళ్ళ ప్రచురణసంస్థ' పుట్టుపూర్వోత్తరాలు...
★ అలనాటి ఉద్దండపండితుల సారస్వత వివాదాలకు సవాళ్ళకు ఒక వేదికగా నిలవడమేకాక, కాలగర్భంలో కలిసిపోయిన అనేకానేక కావ్యాలను వెలికితీసి, ముద్రించిన 'అముద్రిత గ్రంథ చింతామణి'ని గూర్చి...
★ నెల్లూరి బాటలో సిల్క తీసుకపోయేవార్ని కొండాటతో కొట్టి హింసించి, నెల్లూరులో న్యాయం నాలుగుపాదాల నడవాలనే లక్ష్యంతో అర్ధరాత్రి గస్తీ తిరిగే సంజాయిషీ ఇచ్చిన తిక్కన వినేతగాడి కథ...
★ శిలలపై శిల్పాలుచెక్కి, సృష్టికే అందాలు పెట్టిన మనవారి కళాప్రతిభను గూర్చి...
★ తెలుగుభాషలో ఒక ప్రత్యేకతను సంతరించుకున్న నెల్లూరు నుడులు, నానుడులనుగూర్చి...

చదవండి

జమీన్ రైతు ఉగాది సంచిక

ప్రతిఒక్కరూ కొనదగిన, చదువుకొనదగిన, పదికాలాలుపాటు పదిలపరచుకొనదగిన సంచిక.... కాదు.... చారిత్రక గాథల సంచికలో ఇట్లాంటి ఆసక్తికరమైన విషయాలింకా ఎన్నో!!
ముఖచిత్రంలో మహాకవి తిక్కనను చూస్తుంటే–ముద్దువెయ్యడం లేదు, దణ్ణం పెట్టాలనిపిస్తూంది.

వెల.... నాలుగు రూపాయలే!

M.B.B.S.
(ENTRANCE)
మొదటి బ్యాచ్ 28-4-77 న ప్రారంభమైంది
రెండవ బ్యాచ్ 15-5-77 న ప్రారంభించెదము
★
రాజు ట్యుటోరియల్స్
(ఫోన్: 1843)
(వి. ఆర్. కాలేజి దగ్గర) నెల్లూరు-1.
— బ్రాంచి —
(ఫిష్ మార్కెట్టుదగ్గర)
పెద్దబజారు - నెల్లూరు.

